వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 168 మంగళవారం | 02 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


8లో..

## 'గతి తప్పిన రుతువు'కు ప్రశంసలు

శైలజను అభినందించిన గవర్నర్ తమిళిసై



# గంపెడాశలు

- సంక్రాంతిలోగా 'నామినేటెడ్'పదవులు
- భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు
- టీపీసీసీ సమావేశంలో చర్చించే అవకాశం
- పార్టీ కోసం కష్టపడిన వారికే తొలి ప్రాధాన్యం
- ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహుల చక్కర్లు


వివరాలు 2లో..



సుమారు దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం లభించిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులపై నేతలు గంపెడాశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే గత ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పోస్టులన్నింటినీ రద్దు చేసింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోని ఆశావహులు వివిధ పదవుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎలాగైనా రాష్ట్ర స్థాయి లేదంటే జిల్లా స్థాయి పదవులైనా సొంతం చేసుకునేలా పావులు కదుపుతున్నారు. గతంలో పారాచూట్ నేతలే పదవుల పందేరంలో ముందుండేవారు. అయితే పార్టీ కోసం కష్టపడిన వారికే నామినేటెడ్ పదవుల్లో తొలి ప్రాధాన్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఎంతో కాలంగా పార్టీ కోసం పనిచేసిన వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. అసలైన పార్టీ కార్యకర్తలకు త్వరలోనే గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ ప్రావీణ్య

24, 25 డివిజన్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ


8లో

## 4న అనగాష్టమి వ్రతాలు

పాల్గొననున్న వేయి జంటలు

దత్త క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తి


8లో

## కాంగ్రెస్ ఫ్లెక్సీల కాల్చి వేత

బురహాన్ పురం గ్రామంలో ఘటన


2 లో..

# గంపెడాశలు



**సంక్రాంతిలోగా 'నామినేటెడ్' పదవులు**
**భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు**
**కేటాయింపులపై సమాలోచనలు**
**టీపీసీసీ సమావేశంలో చర్చించే అవకాశం**
**పార్టీ కోసం కష్టపడిన వారికే తొలి ప్రాధాన్యం**
**ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహుల చక్కర్లు**

**వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి :** ఉమ్మడి రాష్ట్రంలో 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అదే సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతోంది. దీంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, వివిధ సంస్థల చైర్మన్ పదవుల్లో ఉన్నవారూ చాలా వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీనామాలు చేశారు. అయితే తమ పదవులను సద్వినియోగం చేసుకోలేక పోయామన్న ఆవేదన కూడా చాలా మందిలో ఉంది. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైంది. అనూహ్యంగా నాడు టీఆర్ఎస్(నేటి బీఆర్ఎస్) 62 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. 2018లోనూ గులాబీ పార్టీనే మళ్లీ అధికారం చేజిక్కించుకుంది. తొమ్మిదిన్నరేళ్ల అనంతరం బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు. 119 స్థానాల్లో 64 మంది ఎమ్మెల్యేలను, మరో స్థానంలో మిత్రపక్షమైన సీపీఐని గెలిపించారు. ఫలితంగా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చడంలో సఫలీకృతులయ్యారు. పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఆలిండియా అధ్యక్షులు ఖర్గే సైతం టీపీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి నాయకత్వానికి సంపూర్ణ మద్దతు అందించి ముఖ్యమంత్రి పీఠం అప్పగించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం తనదైన మార్క్ చూపుతున్నారు. ఆరు గ్యారంటీల్లో రెండింటినీ అమలు చేసిన ఆయన మిగిలిన వాటిని వంద రోజుల్లో ఆచరణలో చూపుతామని స్పష్టం చేస్తున్నారు.

## కష్టపడిన వారికే పదవులు..

పార్టీ కోసం పదేళ్లుగా కష్టపడుతున్న నాయకులకే నామినేటెడ్ పదవుల్లో తొలి ప్రాధాన్యం ఇస్తామని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టి ఈ నెల 7వ తేదీతో నెలరోజులవుతుంది. సంక్రాంతి పండుగ వరకు నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లో వెల్లడించారు. ఈ నెల 3న టీపీసీసీ విస్తృత స్థాయి నిర్వహిస్తున్నందున అదే రోజు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిసింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మినహా మిగిలిని 10 చోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోటీ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తక్కువ మెజార్టీతో అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చేతిలో ఓడిపోయారు. జనగామ బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కూడా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. తొలుత ప్రధానంగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానాల్లో ఓడిపోయిన అభ్యర్థులకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం ఇస్తారని చర్చ జరుగుతోంది. మరోవైపు మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన ముఖ్య నేతలను సైతం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని హస్తం పార్టీకి చెందిన పలువురు నేతలు 'వరంగల్ వాయిస్ ప్రతినిధి'తో అభిప్రాయపడ్డారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీకి అవకాశం..

రాష్ట్రంలో ముఖ్యమైన 54 కార్పొరేషన్ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా గతంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి చైర్మన్‌గా స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, రెడ్కో చైర్మన్‌గా సతీశ్‌రెడ్డి, రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ గా నాగుర్ల వెంకటేశ్వరరావు ఉండేవారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఈ పదవులను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి రద్దు చేశారు. సంక్రాంతిలోపు ముఖ్యమైన నామినేటెడ్ పదవులను భర్తీ చేసే అవకాశం ఉండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలకే ఈ పదవులు దక్కే అవకాశం ఉంది.

## సీతక్క, సురేఖ సూచించిన వారికే ప్రాధాన్యం..

ములుగు, వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానాల నుంచి ఘన విజయం సాధించిన ధనసరి అనసూయ(సీతక్క), కొండా సురేఖలకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి పదవులిచ్చారు. కేబినెట్‌లోని మహిళా మంత్రుల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాకే అత్యధిక గుర్తింపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పదవుల్లోనూ సీతక్క, కొండా సురేఖ సూచించిన వారికే తొలి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ నేతలంటున్నారు. అయినా మిగిలిన నియోజకవర్గాల నేతలు సైతం నామినేటెడ్ పదవుల కోసం తమ అధినేతలను ప్రసన్నం చేసుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. ఇందుకోసం గాంధీభవన్ చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు.




# రెండో రోజు అక్షింతల వితరణ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో మంగళవారం రెండో రోజు అయోధ్య రామ జన్మభూమి స్థలం నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన అక్షింతలను ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా 300 గృహాలకు అక్షింతలను చేరవేశారు. ఈ కార్యక్రమంలో ఇటుకల సంధ్యారాణి, చీకటి సరోజన, మిట్టపల్లి రమాదేవి, బజ్జూరి జయ, గౌరీ, శంకేసి రమాదేవి, కుసుమ కవిత, శంకేసి చిన్న రమాదేవి, దున్నాల అనూష, మండల కవిత, సాటిక భాగ్యలక్ష్మి, పరికిపండ్ల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఫ్లెక్సీల కాల్చి వేత

**బురహన్ పురం గ్రామంలో ఘటన**

**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం బురహన్ పురం గ్రామంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలను కాల్చివేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. బురహన్ పురం గ్రామంలో కోట వెంకట రెడ్డి, పెద్ద బోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించి వేశారు. కొన్ని ఫ్లెక్సీలను కాల్చి బూడిద చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతున్నారు. ఫ్లెక్సీలను చించి, కాల్చిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కొస మెరుపు ఎమిటంటే మూడు రోజుల క్రితం ఓ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ జరిగిందని దాని వల్లే ఫ్లెక్సీలను చించి కాల్చారని గ్రామస్థులు గుసగుసలాడుతున్నారు.

# జాతరకు జీరో టికెట్ లేనట్లే..?

**స్పెషల్ బస్సుల ఏర్పాటుకు ఆర్టీసీ కసరత్తు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గిరిజనుల కుంభమేళ, మేడారం మహా జాతరకు తరలి వెళ్లనున్న ఆర్టీసీ ప్రయాణికులకు చార్జీల మోత మోగనుంది. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పూర్తిగా స్పెషల్ బస్సులనే నడుపాలని ప్రభుత్వం ఆర్టీసీ అధికారులను ఆదేశించినట్టు ప్రచారం సాగుతోంది. తద్వారా మహాలక్ష్మి పథకం ద్వారం బస్సుల్లో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణాన్ని దూరం చేసేందుకు వ్యూహం రచించినట్లు సమాచారం. జనవరిలో సంక్రాంతి పండుగ, ఫిబ్రవరిలో సమ్మక్క-సారలమ్మ జాతల నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో లక్షలాది మంది మహిళలు ప్రయాణం చేసే అవకాశం ఉంది. అదే జరిగితే నష్టం తప్పదనే ఆలోచనతో ప్రభుత్వం పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో ప్రత్యేక బస్సులను నడిపించి చార్జీలు వసూలు చేయాలని ఆర్టీసీని ఆదేశం చినట్టు తెలుస్తోంది. మహాలక్ష్మి పథకం అమలులో ఆర్టీసీ అధికారులకు రోజుకో కొత్త అనుభవం ఎదురవుతోంది. బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమం అమలుకు ముందు నిత్యం రూ.11 కోట్ల నుంచి రూ. 18 కోట్ల ఆదాయం వచ్చేదని, ప్రస్తుతం బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో ఆక్యుపెన్సీ పెరిగినా, ఆదాయం భారీగా పడిపోయింది. దీంతో రోజూ సంస్థకు రూ.7 కోట్ల నుంచి రూ.9 కోట్ల వరకు నష్టం వస్తోంది. ప్రభుత్వం ఇస్తామని చెప్తున్న రీయింబర్స్‌మెంట్ చెల్లించే వరకూ ఈ భారాన్ని ఆర్టీసీ భరించాల్సి ఉన్నది. ఇదే జరిగితే లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే ఆర్టీసీ నిండా మునిగే ప్రమాద ముంది. ఈ నేపథ్యంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తోందన్న ప్రచారం సాగుతోంది. పల్లెవెలుగు, ఆర్టీసీ బస్సులను తగ్గించి




పూర్తిస్థాయిలో స్పెషల్ బస్సులను నడిపించాలని ఆర్టీసీని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించినట్టు సమాచారం. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి ఆర్టీసీ అధికారులతో చర్చించినట్టు తెలిసింది. స్పెషల్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉండదని భావిస్తున్నట్టు సమాచారం.

# హనుమకొండను అగ్రగామిగా నిలుపుదాం

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు అధికారులు, సిబ్బంది అంతా సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. మంగళవారం జిల్లాకు చెందిన పలువురు అధికారులు కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలు, నోట్ బుక్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్వో వైవీ గణేష్, డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, హనుమకొండ తహసిల్దార్ విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఎంవీఐ కంచి వేణు, ట్రెజరీ డీడీ రాజు, మెప్మా పీడీ బద్రు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ హరి ప్రసాద్, సీపీఓ సత్యనారాయణ రెడ్డి, డీసీఓ నాగేశ్వర్ రావు, టీజీవో అధ్యక్షులు జగన్మోహన్ రావు, ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షులు రాజేందర్, ప్రతినిధులు, కలెక్టరేట్ ఉద్యోగులు, ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్ శాఖల ఉద్యోగులు, గురుకుల విద్యాలయాల అధికారులు, విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**వరంగల్ వాయిస్, సుబేదారి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నసంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ సుబేదారి వాటర్ టాంక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమాలు కూడా పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది ఖచ్చితంగా చేస్తుందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేస్తాదని మాట ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీ స్కీంలపై తొలి సంతకం చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. రెండొది రాజీవ్ ఆరోగ్యశ్రీ ని రూ.5లక్షల నుంచి 10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతావి 100 రోజుల్లో పూర్తి చేస్తామని, కాబట్టి ప్రజలు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగంచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కట్ట రఘుపాల్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుదారులకు అండగా ఉంటాం

## కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం శివనగర్ రామాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు, కాంగ్రెస్ కార్యకర్తలు సహకరిస్తూ, దరఖాస్తులను పరిశీలన చేసి పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు సూచన మేరకు, అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కార్యకర్తలు దరఖాస్తుదారులకు సహకరించాలని, తెలిపిన క్రమంలో శివనగర్ ప్రతీ రోజు కాంగ్రెస్ శ్రేణులు పని చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు రావుల విజయ రాంచందర్, పట్టూరి సుధాకర్, వెంకట్, రాజు, శ్రీధర్, కిరణ్, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

# ఎంజీఎంలో దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎంలో చింత ప్రకాష్ ఎంజీఎం సూపరింటెండెంట్ తో కలిసి రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రకాష్ (మాజీ ఎంపీటీసీ) 38వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా చింత ప్రవీణ్ ఎన్ఆర్ఐ (ఎంపీ కాంటెస్ట్) పేద, బలహీన ప్రజల కోసం నిరంతరం తన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజాసమస్యలు తీర్చాలని తాపత్రయ పడే ఆయన సేవలు వరంగల్ ప్రజలకు చాలా అవసరం ఉందన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన రాణించాలని ఆకాంక్షించారు. వరంగల్ లో విస్తృతంగా తమ కార్యక్రమాలు చేస్తున్నందుకు చింత ప్రవీణ్ బృందంకు ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింత ప్రకాష్ (మాజీ ఎంపీటీసీ), రెడ్డి రవీందర్, గాదె నవీన్, గాదె ప్రవీణ్, మంద సతీష్, ఈదుల ప్రమోద్, మంద శ్రావణ్, కన్నాల రవికుమార్, పాలకుర్తి పవన్, కలకోట్ల రాజశేఖర్, ఎంజీఎం స్టాఫ్, ఎండీలు, ఆర్ఎంఓలు, హెడ్ నర్స్ లు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక వరంగల్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైభవం సేవ శిరోమణి కేసీజీఎఫ్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు విచ్చేసి వాసవి క్లబ్ అభివృద్ధికి పేద ప్రజలకు సేవ చేయుటకు ముందుండి అనేక కార్యక్రమాలు చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. క్లబ్బు అధ్యక్షుడిగా కేసీజీఎఫ్ బెలిత వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పల్లెర్ల వీరన్న, కోశాధికారిగా గందె శ్రీనివాస్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ గంపా సాంబమూర్తి, అంచెలంచలుగా కార్యక్రమాలను పేదవారికి అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల వీర మల్లయ్య, రవ్వ గీత, కురవెల్ల రాజగోపాల్, పుల్లూరి కిషోర్, డాక్టర్ గుంటూరు వెంకట్ నారాయణ, విద్యాల నూతన్ కుమార్, పబ్బతి నాగభూషణం, గుమ్మడవెల్లి సత్యనారాయణ,అయితే ప్రసాద్, గుండా సంతోష్ కుమార్, తాళ్లపల్లి వాసుదేవులు, డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, ఎలిషాల ఆనంద్ కుమార్, జూలూరు కృష్ణమూర్తి, మానేపల్లి సుధాకర్, వెల్లాల నాగేశ్వరరావు, పాల మదన్మోహన్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈనాటి సేవా కార్యక్రమంలో భాగంగా పేదవారికి ఒక కుట్టు మిషన్, శ్రీరామ్ భిక్షపతి 40 దుప్పట్లు అందజేసి సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.

# మాకు ఉపాధ్యాయులు కావాలి

## తహసీల్దార్‌కు విద్యార్థుల వినతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలలో 84మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని, ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండగా ఒక టీచర్ వర్క్ అడ్జస్ట్ మెంట్ పై వచ్చిందని, కాబట్టి మాకు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని తహసీల్దార్ ను వినతి పత్రం అందజేసి కోరారు. అదేవిధంగా పేద ప్రజలకు ఏ విధంగా ఉచిత విద్యుత్ ఇస్తున్నారో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజల పిల్లలే చదువుతారు. కాబట్టి పాఠశాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పాఠశాల తరగతి గదులను శుభ్రం చేయడానికి పాఠశాల ఆవరణం, వాష్ రూం శుభ్రం చేయడానికి ఒక స్కావెంజర్ ను కేటాయించాలని విద్యార్థులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో నడికూడ మండలం తహసీల్దార్ నాగరాజు, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ ఉన్నారు. విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిర్గుల శ్రీదేవి, విద్యా వలంటీరు పర్షవేని జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు.. అనూహ్యస్పందన



**వరంగల్ వాయిస్,నెల్లికుదురు :** మండలంలోని ఆలేరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్దఎత్తున తరలివచ్చి తమ దరఖాస్తులు అందజేస్తున్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమం ఉదయం 8గంటలకే ప్రారంభమైంది. నెల్లికుదురు మండల తాసిల్దార్ కే.రాజు, ఎంపీడీవో శేషాద్రి, ఆలేరు అగ్రికల్చర్ , ఎక్స్ టెన్షన్ ఆఫీసర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరమణి, ఆశా కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



**వరంగల్ వాయిస్,. శాయంపేట :** అయోధ్య రామ మందిరం తీర్థ అక్షింతలు మంగళవారం శాయంపేటకు చేరుకున్నాయి. అంతకు ముందు గ్రామంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలోశాయంపేట మండల సంయోజక గిద్దె మారి సురేష్ సమక్షంలో వరంగల్ గ్రామీణ ప్రాంత ప్రచారక్ విష్ణు జి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు లెక్కల జలంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంట్లో పూజలు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అయోధ్య రామ మందిర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500మంది వేద వేద పండితులతో పూజలు నిర్వహించి ప్రతి గ్రామ గ్రామాన ప్రతి ఇంటి ఇంటికి పూజ చేసినటువంటి అక్షింతల వితరణ కార్యక్రమం ఈనెల 1 నుంచి 15వ వరకు అక్షింతల వితరణ కార్యక్రమం జరుపబడును, మంగళవారం మండల కేంద్రంలో శాయంపేట ఉప మండల కేంద్ర గ్రామాలకు అక్షింతల వితరణ చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఈ అక్షింతలు వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22న ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ప్రతి ఇంటి ముందు సాయంత్ర సమయంలో ఐదు జ్యోతులను వెలిగించాలన్నారు. ఈ అక్షింతలు శుభ కార్యక్రమాలకు ఇంటిలో రైతులు పంట పొలాలలో ఇంటి పైన చల్లుకోవాలని తర్వాత ఈ అక్షింతలను వాడుకోవాలని పేర్కొన్నారు. 22వరకు మీ ఇండ్లకు వచ్చిన అక్షింతలను దేవుడి దగ్గర భద్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, మండల సాహ సంయోజక్ చల్లా రాజిరెడ్డి, సాయి, దిడ్డి రమేష్ సేన, రారకుల మొగిలి, భూతం తిరుపతి, మాందాడి రాజు, తడక సదానందం గౌడ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, లింగమూర్తి, రవీంద్ర చారి, టీనేటి ప్రభాకర్ రెడ్డి, భాషని నవీన్, రాస తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యదర్శిని పక్షపత్రిక 9వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యదర్శిని 9వ వార్షికోత్సవ సంచికను స్థానిక జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామిడ్రి పవన్, సీనియర్ జర్నలిస్ట్ ఎడిటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యదర్శిని పక్షపత్రిక తొమ్మిది సంవత్సరాలు నిర్విరామంగా వెలువరించడం అభినందనీయమన్నారు. అలాగే ఉచిత హోమియో క్యాంపులు నిర్వర్తిస్తూ ప్రజలకు హోమియోపతిపై అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ఒకవైపు వైద్యం చేస్తూనే మరొకవైపు ఆరోగ్య దర్శిని పక్షపత్రికను తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగించడం హర్షనీయమన్నారు. సమాజానికి విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చే ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇటువంటి ఆరోగ్య సమాచార పత్రిక 9సంవత్సరాలుగా డాక్టర్ శ్రీధర్ సంపాదకత్వంలో మన వరంగల్ నుంచి వెలువడుతుండడం అభినందనీయమన్నారు. అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచమంతా ఆరోగ్యం గురించి పరితపిస్తూ అనారోగ్యం గురించి కలత చెందుతుందన్నారు. నేడు వస్తున్న వ్యాధులకు వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చు చేసినా కూడా కొన్ని సమస్యలు నయం కావడం లేదన్నారు. ఇప్పుడు ఇప్పుడే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం గురించి అన్వేషిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అత్యంత సరళ వైద్య విధానాలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ ఆరోగ్య దర్శిని పక్షపత్రికను నడపడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్నటువంటి పాఠకులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కట్ల శ్రీను, పూజారి విజయ్, వేణు, దేవేందర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, పీ.విజయ్, రాజు ప్రసాద్ , రాజేందర్, సురేష్ , జీవన్, సతీష్, సంతోష్, కోమాకుల మధు, కోచ్ రమేష్, రాజు, కృష్ణ, రాజిరెడ్డి, శశి, చంటి పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు పలకల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని గుండ్ల సింగారం ప్రాథమిక పాఠశాలలో గల 1, 2అంగన్వాడీ సెంటర్లలో 20మంది పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలు విద్యను అభ్యసించేందుకు ప్రథమ ఉపాధ్యాయురాలిగా ఎంతో శ్రమకోర్చి విజయం సాధించారు. సావిత్రి బాయి పూలే జయంతి రోజున వారిని మనం స్మరించుకోవడం మనలను మనం గౌరవించుకున్నట్టుగా భావించవాలని అన్నారు. చదువు సంస్కారాన్ని, సభ్యతను, వినయం, విధేయతలతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవచ్చన్నారు. పూర్వకాలంలో ఆడపిల్లలను చదివించేవారు కారు, కానీ ఇప్పుడు ఒక గృహిణి చదువుకున్నచో ఆ కుటుంబం విద్యావంతులే కాకుండా చుట్టుపక్క వారికి కూడా మార్గదర్శులవుతారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కే.వేణు మాట్లాడుతూ ట్రస్ట్ వారు విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అంగన్వాడీ టీచర్ సావిత్రి మాట్లాడుతూ మేము మా పిల్లలను ఎలా చూసుకుంటామో అలాగే ఈ పిల్లలను కూడా చూసుకుంటున్నామని వివరించారు. సీనియర్ సిటిజన్ యుగంధర్ మాట్లాడుతూ ఒక సీనియర్ సిటిజన్ అయి ఉండి ఇలా కార్యక్రమం చేయడం మాకు కూడా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల జ్యోతి, సమ్మక్క, ఆయా శాంత,అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగి పదవీ విరమణ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లక్ష్మి (ధోభి) నేషనల్ హెల్త్ మిషన్ లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చేసిన సందర్భంగా సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఇందులో డాక్టర్ గుండాల మురళీధర్ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఉద్యోగి పదోన్నతి, పదవీ విరమణ సహజం ఇంత కాలం లక్ష్మి సేవలు అమూల్యమన్నారు. పనిలో ఆసక్తి, నిబద్ధత సమయ పాలన ఆమెలో ప్రత్యేక లక్షణాలని కొనియాడారు. డాక్టర్ నీరజ్, లక్ష్మి, డాక్టర్ సీహెచ్ వనంకార్ మాట్లాడుతూ ఆమె ఆరోగ్యంగా సంతోషంగా శేష జీవితం కుటుంబంతో గడపాలని ఆకాంక్షించారు. ఇందులో డాక్టర నిరంజని డా జ్వలిత, డా ప్రియాంక, డా నందిన, సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్లు సుగుణ, శ్రీదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా దంపతులను కలిసిన మాజీ ఎమ్మెల్యే దోనేపూడి రమేష్ బాబు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు దంపతులను వరంగల్ మాజీ ఎమ్మెల్యే దోనేపూడి రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేస్తాం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండలంలోని కాళేశ్వరం తెలంగణ రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు కాళేశ్వరం గ్రామ పంచాయతీ ప్రజా పాలన కార్యక్రమలో పాల్గొన్నారు. లేతకారి రాజబాబు మాట్లాడుతూ దరఖాస్తులు ప్రతీ ఒక్కరికీ అధికారులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో భాగస్వామ్యం కావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామన్న అరు గ్యారంటీ లతో పాటు మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత శ్రీదర్ బాబు, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, అందులో భాగంగానే రెండు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి వారంలోని హిళలకు ఉచిత బస్ ప్రయాణం, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీలకు ప్రతి కుటుంబ లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగానే ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో కాళేశ్వరం గ్రామపంచాయతీలోని కుటుంబ సభ్యులు వారి వారి వివరాలు దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి ఒక్క అంశాన్ని చూసి దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలని కోరారు. వారు ఇచ్చే దరఖాస్తు రశీదును భద్రంగా దాచుకోవాలి, దరఖాస్తుతో పాటు ఆధార్ రేషన్ కార్డును పొందుపరిచాలని, రేషన్ కార్డులు లేని వారు నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు కూడా ఇవ్వాలని వారు కోరారు. అందుబాటులో లేని వారు కూడా మీ బందువుల రూపంలో ధరఖాస్తు పంపవచ్చు, ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కె తాజొద్దీన్, కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే హైదర్ పాల్గొన్నారు.

## రైతు భరోసా, పింఛన్లపై అపోహలొద్దు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుకొండ మండలంలోని మరియాపురం, కొమ్మాల గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా గ్రామాలకు వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఆయా గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అభయాస్తం ఆరు గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తుదారులకు అవసరమైనన్ని అందుబాటులో ఉంటాయని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావొద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత పాలకుల వైఖరి వల్లా ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని, రాష్ట్ర ఆర్థిక స్థితిని వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు పెట్టాలనే ముఖ్యమంత్రి కాగానే శ్వేత పత్రం విడుదల చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంగా అంచలంచెలుగా నెరవేరుస్తుందని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.

## ప్రజా గ్రంథాలయం నూతన కార్యవర్గం ఎన్నిక



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుగొండ -కొమ్మాల ప్రజా గ్రంథాలయం కొమ్మాల -విశ్వనాథపురం ప్రజా గ్రంథాలయం నాల్గవ వసంతంలో అడుగు పెడుతున్న సందర్బంగా తమ సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో వ్యవస్థాపకుడు అనిల్ ఈర్ల , సాయిలి రాజేంద్రప్రసాద్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీ లో ముఖ్య కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండల రాజు, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి సతీష్, కార్యదర్శిగా కాసు వంశీ, సహాయ కార్యదర్శిగా సాయిలి రాజు, కోఆర్డినేటర్లుగా ఉరుకొండ రంజిత్, ఎండీ అరాఫత్, కోశాధికారిగా ఈర్ల సురేష్, మహిళా విభాగంలో వాంకుడోత్ సునీత, సాయిలి శ్వేత, దేవులపెల్లి పావని, గాదం వెన్నెల, ప్రధాన సలహాదారులుగా బొజ్జ నరేష్ , వీసం రఘు, గట్టు ప్రవీణ్ రెడ్డి, తాళ్ల పెల్లి మహేందర్, ఆరికట్ల ప్రవీణ్, లైబ్రేరియన్లుగా గాదం నాగరాజు, కడారి మహేష్ లుగా, అదేవిధంగా నూతన సభ్యులుగా దొడ్డిపెల్లి మురళి, నల్లోరి శ్రవణ్ కుమార్, బస్కె ప్రశాంత్, బస్కె పవన్, మునుపటి సభ్యులు పసునూరి వినోద్, ఎండీ అక్రమ్, సాంబారి నాగరాజు, రాజు, కార్తీక్, విష్ణు తదితరులు నూతన కమిటీ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారని, ప్రజా గ్రంథాలయ వ్యవస్థాపకులు అనిల్ ఈర్ల, రాజేంద్రప్రసాద్ సాయిలి పేర్కొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్‌కు ఎంపిక



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న వి.రాకేష్ విజయవాడలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి.శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

# ముల్కలపల్లి గ్రామాభివృద్ధికి సహకరిస్తా

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ముల్కలపల్లి గ్రామాభివృద్ధికి సహకరిస్తానని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజపాలనా కార్యక్రమంలో బాగంగా ఆయన పాలేరు నియోజకవర్గంలోని మంగలిగూడెం గ్రామం నుంచి తిరుమలాయ పాలెం గ్రామానికి వెళుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి డోర్నకల్ మండలంలోని ములకలపల్లి గ్రామం వద్ద గ్రామ సర్పంచ్ జువాజి రామ్ ప్రసాద్, మండల అధ్యక్షుడు డియస్ జగదీష్ లు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని కిలో మీటర్ మేరకు మట్టి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముల్కలపల్లి గ్రామంతో ఎనలేని సంభదాలు ఉన్నాయని, గ్రామ అభివృద్ధికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి అయినందుకు ముల్కల పల్లి గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కనకయ్య, బిక్నా నాయక్, శోభన్ బాబు, బాప్చంద్, వార్డుసభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తాం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 47వ డివిజన్ డీజిల్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు వంటి ఆరు గ్యారంటీలను అధికారం లోనికి వచ్చిన తరువాత అమలు చేస్తామని హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లోని ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి డివిజన్ లోని ప్రజలకు దరఖాస్తు పత్రాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట తహసీల్దార్ భావ్ సింఘ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, నిరంజన్, క్రాంతి భరత్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచునూరి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలతో ఉంటూ ప్రజలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలుంటే కేవలం మూడు నియోజక వర్గాలు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లు మాత్రమే అభివృద్ధి చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రంలో 9ఏళ్ల కాలంలో అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని, అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి సదానందం, డబ్బు శంకర్, శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, కుమారస్వామి, చాగంటి వెంకటేశ్వర్లు, రామారావు, రాకేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని ప్రజా కళాకారుడు సఫ్దర్ హాష్మీ

## ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కళ ప్రజల కోసం, ప్రగతి కోసం ఉపయోగపడాలని తన జీవితాన్ని ప్రజా కళకే అంకితం చేసిన మహనీయుడు కామ్రేడ్ హాష్మీ అని ప్రజా నాట్యమండలి వరంగల్ జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య అన్నారు. మంగళవారం హాష్మీ 35వ వర్ధంతి సందర్భంగా పీఎన్ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ సురేందర్ భవన్ లో వర్ధంతి సభ నిర్వహించారు. దీని సందర్భంగా జిల్లా కార్యదర్శి వల్ల దాసు దుర్గయ్య మాట్లాడుతూ ప్రజల కోసం తమ కళని ఉపయోగించి భౌతికంగా మరణించిన కూడా ప్రజల మదిలో హాష్మీ చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. ప్రజా కళాకారుడికి మరణం అనేది ఉండదన్నారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలకు ఆకర్షితుడై కళా రంగంలో వీధి నాటిక అనే ప్రక్రియని ప్రయోగాత్మకంగా ఉపయోగించి ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా కళారూపాలను తయారు చేసి ప్రజలను చైతన్యవంతం చేసేవాడని తెలిపారు. వీధి నాటికను పోరాట ఆయుధంగా మలిచాడని తెలిపారు. ఆయన ప్రదర్శించిన కుర్చీ కుర్చీ కుర్చీ అనే నాటిక ఆనాడు దోపిడీ రాజకీయ వర్గానికి సంచలనంగా మారిందన్నారు. చాలా చిన్నచిన్న సన్నివేశాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వారి సమస్యలను తన కళారూపాల ద్వారా తెలియపరిచారని గుర్తు చేసుకున్నారు. ఘజియాబాద్ లో అతను తన బృందంతో కలిసి హల్లా బోల్ అనే వీధి నాటికను ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆనాడు దోపిడీ వర్గ దుండగులు అతనిని హత్య చేయడం జరిగిందని తెలిపారు. ఆయన మరణించినా హాష్మీ పేరు మీద దేశవ్యాప్తంగా అనేక కళాబృందాలు ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతూ వేలాది ప్రదర్శనలు నేటికీ ఇస్తున్నారని తెలిపారు. మత ఉన్మాదానికి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సమాజంలో ప్రజా కళాకారులు కృషి చేయాల్సిన ఆవశ్యకత నేడు ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రజానాట్యమండలి ఆ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ మునుముందుకు సాగుతుందని తెలిపారు. అచ్చమైన ప్రజా కళాకారుడు హాష్మీ అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సీహెచ్ రంగయ్య, ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నాయకులు డి రవి, రాజేష్ ఖన్నా, జీవన్, జానీ, మొగిలి, రాజు, ఎల్ల స్వామి, శ్రీలత, సమ్మక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 2023సంవత్సరంలో వాసవి క్లబ్ రీజినల్ లోని క్లబ్ ల ద్వారా అందించిన విలువైన, విశిష్ట సేవలకు గాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాలకు "బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డు 2023"ను డిసెంబర్ 30న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవార్డు కాన్ఫరెన్స్ లో ప్రకటించింది. ఈ అవార్డును జనవరి 1న వరంగల్ లోని, పిన్నవారి వీదిలోని వాసవి క్లబ్ భవన్ లో నిర్వహించిన సమావేశం లో 2023వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రవ్వా గీత చేతుల మీదుగా డాక్టర్ పృథ్వీరాజ్ అందుకున్నారు. తన రీజినల్ ఉన్న క్లబ్ ల ద్వారా సంవత్సర పొడుగున వృద్ధుల కు పింఛన్లు, వీధి వ్యాపారులకు గొడుగులు, మహిళలకు కుట్టు మిషన్లు, పేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, శాంతి ర్యాలీ, స్పోర్ట్స్ మీట్, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, కోవిడ్ లో భాగస్వామి లను కోల్పోయిన దంపతులకు పునర్వివాహ వేదికలు, హెల్త్ క్యాంపు లు, ఇద్దరు నిరుపేదలకు శిథిలావస్థలో ఉన్న ఇళ్ల పునర్నిర్మాణం, చెట్లు నాటటం, పుస్తకాలు, యునిఫారంల పంపిణీ, చిరు వ్యాపారులకు వడ్డీ లేని ఋణం, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ఇలా క్లబ్ లను సేవలు చేసేందుకు ప్రోత్సహించినందుకు, బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డు 2023 ప్రకటించి నట్టు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ పృథ్వీరాజ్ ను నగర మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు, 2024 గవర్నర్ గంపా సాంబమూర్తి, మల్యాల వీరమల్లయ్య, ప్రొఫెసర్ వెంకటనారాయణ, తాళ్లపల్లి వాసుదేవులు, పల్లెర్ల వీరన్న, పుల్లూరు కిషోర్, జి సత్యనారాయణ రావు, పబ్బతి నాగబుషణం, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# ప్రజాపాలన నిరంతర ప్రక్రియ



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** మండల పరిధిలోని నందనం గ్రామంలో అభయాస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు బుక్స్, పెన్స్ తో గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం ప్రజాపాలన కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు. ప్రజలందరూ ఆగం కావద్దని, ఇదీ నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎమ్మార్వో, అధికారులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాల అమలుకు ప్రజాపాలన



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని పోచారం, వెల్లంపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల పంపిణీ చేస్తున్న తీరు కౌంటర్ల వారీగా తిరిగారు. దరఖాస్తులను లబ్ధిదారులకు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఆశీస్సులు నమ్మకంతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ అనుకుంటోందని, తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని, ప్రతి ఒక్కటి ప్రజలే బయటపెడతారని తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

## ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సరం సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డిని డైరెక్టర్ (హెచ్ఆర్, పీ అండ్ ఎంఎం) బి.వెంకటేశ్వర రావు, డైరెక్టర్(ఐపీసీ అండ్ ఆర్ఏసీ) పి.గణపతి, డైరెక్టర్ (కమర్షియల్) పి.సంధ్యారాణి, డైరెక్టర్(ప్రాజెక్ట్స్, ఆపరేషన్) పి.మోహన్ రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్(ఫైనాన్స్) వి.తిరుపతిరెడ్డి, సీవీఓ బి.జనార్దన్ కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీజీఎంలు, జీఎంలు, ఉద్యోగులు, అన్ని ఉద్యోగ సంఘ నాయకులు, ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ నాయకులు కూడా కలిసి సీఎండీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంగా కంకణ బద్ధులై సంస్థ పురోగతి, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆర్థికంగా పరిపుష్టిగా కంపెనీ ఉండాలంటే అందరూ కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. వినియోగదారులను గౌరవించడం వారి సమస్యలను పరిష్కరించడం ఏటీ అండ్ సీ నష్టాలను తగ్గించాలని కోరారు. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, విద్యుత్ భద్రతా సూచనలు ఉద్యోగస్తులు, వినియోగదారులు విధిగా పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నివారించాలని అన్నారు. సంస్థను తమదిగా భావించి, నూతన సాంకేతికతలో కంపెనీ అంతర్గత సామర్థ్యాన్ని పెంచాలన్నారు. నిబద్ధత, నిజాయితీ, సమర్థత, సమగ్రత ప్రతి ఉద్యోగి అలవరుచుకొని కంపెనీని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి



**వరంగల్ వాయిస్, కాటారం:** రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాల జిల్లా నాయకుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళ వారం కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలో పీక కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ట్రక్కు లారీ డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్లకు పదేళ్లు జైలు శిక్షతోపాటు రూ.7లక్షల జరిమానా విధిస్తూ తీసుకున్న నిర్ణయం మోటారు రంగ కార్మికులకు గుదిబండగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న ట్రక్కు, లారీల సమ్మెను విరమింపచేయుటకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించని ఎడల సమ్మె మరింత ఉధృతంగా మారే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

## కేయూ డబ్బాలలో అయోధ్య అక్షింతల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని కేయూ పెగడపల్లి డబ్బాల క్రాస్ వద్ద అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటీకి పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దాసాంజనేయ స్వామి దేవాలయం నుంచి అయోధ్య రాముడి అక్షింతలను మహిళలు ర్యాలీగా వెళ్లి పలు కాలనీల్లో ప్రతి ఇంటికీ అందజేశారు. కాలనీవాసులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 6న బ్రహ్మకుమారి స్వర్ణోత్సవాలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 6న స్వర్ణోత్సవ సంబరాలు జరుపబడునని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కాజీపేట శాఖ డీజిల్ కాలనీ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి బీకే.శ్రీదేవి తెలిపారు. మంగళవారం డీజిల్ కాలనీ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం డిజిల్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ శనివారం వరంగల్ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో అనుభవజ్ఞులైన సాధకుల నుంచి జాయింట్ చీఫ్ ఆఫ్ బ్రహ్మకుమారిస్ రాజయోగినీ సంతోష్ దీదీజి, రాజయోగిని సుదేష్ దీదీజి అడ్మినిస్టేట్ బ్రహ్మకుమారిస్, రాజయోగిని మృత్యుంజయ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, రాజయోగిని కులదీప్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4:30 నుంచి రాత్రి 8:30 వరకు జరుగునని తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ సీతక్కలు పాల్గొంటారని తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన తెలిపారు. 3న వరంగల్ నుంచి కాజీపేట డివిజన్ కాలనీ శాఖ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు. జనవరి 7 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 5000మందితో ఆధ్యాత్మిక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని బ్రహ్మకుమారి శ్రీదేవి తెలిపారు.

## ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** కటాక్షపూర్ గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం పై గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ పాల్గొని ప్రభుత్వం అందించే ఈ గ్యారెంటీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీఓ కేతన్ కుమార్, అగ్రికల్చర్ ఏఈఓ మానస, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నషిమా, ఐరబోయిన లక్ష్మి, పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగుదాం


## పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బడుగుల ఆశాజ్యోతి పరిపాలన దీక్షా దక్షుడు గోల్కొండ కోటను పరిపాలించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగుదామని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర శ్రీ కంఠమహేశ్వర గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించి మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. గౌడ గీత కార్మికుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అదే విధంగా స్ఫూర్తి ప్రదాత సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర సంఘం అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, గీతా కార్మిక సంఘ అధ్యక్షుడు జలగం స్వామి గౌడ్, సొసైటీ గౌరవాధ్యక్షుడు చీకటి రమేష్ గౌడ్, పరపతి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు రావుల యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ఓం ప్రకాష్ గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా మండల అధ్యక్షుడు రాయిపెల్లి యాకయ్య గౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్ గౌడ్, సారకొల్ల గౌడ్, బొమ్మగాని నరసయ్య గౌడ్, కేఎస్ పీఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్, ఎస్ఎస్ పీజీఏ అధ్యక్షుడు కోటగిరి కుమార్ గౌడ్, సభ్యులు బొలగాని ఉప్పలయ్య గౌడ్, బొమ్మగాని యాకయ్య గౌడ్, జలగం ఐలయ్య గౌడ్, నిమ్మల రవి గౌడ్, నిమ్మల యాకన్న గౌడ్, జలగం శంకర్ గౌడ్, మోడెం సోమనర్సయ్య గౌడ్, రావుల రాములు గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి,పెదగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, కాటారం:** ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని, అందుబాటులో ఉన్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. మంగళవారం కాటారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి జిల్లా పరిధిలో ఉన్న మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని జిల్లాలో గల ఐదు మండలాలలో సీడీపీ, డీఎంఎఫ్ టీ, ఎస్ డీఎఫ్, నీతి ఆయోగ్ కింద అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సంపూర్ణంగా వినియోగించుకొని నిర్దేశిత సమయంలో సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా కార్యాచరణ అవలంబించాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మంజూరు చేసిన నిధులను సంపూర్ణంగా వినియోగించుకొని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి యూసీ లను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 మండలాల్లో 2020-22 సంవత్సరానికి చెందిన సి.డి.పి పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి యూసీలో ఎంబీ రికార్డులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం ఆర్డీఓ డా.నారాయణ, మహాముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారద, మహాదేవపూర్ జడ్పీటీసీ గుడాల అరుణ, మల్హార్ మండల జడ్పీటీసీ ఐత కోమల, మహాదేవ పూర్, మలహర్ ఎంపీపీలు బన్సొడ రాణీ బాయి రామారావు, మలాల్ రావు, పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ అధికారులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతీ దరఖాస్తును స్వీకరించాలి

### అదనపు కలెక్టర్ శ్రీజ



**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట :** సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజల అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ అధికారులకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో కొనసాగుతున్న ప్రజా పాలన సభలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు. దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు.
దరఖాస్తు ఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జీల కుమార స్వామి, దుప్పటి ఐలయ్యలు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మంగళవారం హనుమకొండలోని వారి నివాసంలో కలిసి పూలమొక్కను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.



## సెగ పుట్టిస్తున్న అరియానా!

వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పక్కన ఏ అమ్మాయి కనిపించినా పాపురల్ కావడం మాత్రం ఖాయం. అలా పాపులర్ అయిన అమ్మాయిలో అరియానా గ్లోరి ఒకరు. యూట్యూబ్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఆర్‌జీవీని హాట్‌హాట్‌గా ఇంటర్వ్యూ చేసి మరింత పాపులారిటీ తెచ్చుకుంది. ఆ క్రేజ్‌తో బిగ్ బాస్‌లో ఛాన్స కొట్టేసి ఇంకాస్త జనాల్లో గుర్తింపు పొందింది. అంతే కాదు సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే హాట్ హాట్ ఫొటోలు కూడా యూతలో క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ మధ్యన బీచ్‌లో బికినీ ధరించి పెట్టిన ఫొటోలు ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. తాజాగా మరోసారి విజృంభించి అందాలు ఆరబోసింది అరియానా. తాజాగా పోస్ట్ చేసిన ఫొటోలతో సోషల్ మీడియాలో రచ్చరచ్చ చేస్తుంది. ఇదంతా సినిమాల్లో అవకాశాల కోసమే అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే విమర్శలు ఎన్ని వచ్చినా అరియానా మాత్రం తగ్గట్లేదు. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచుతుంది.. తాజాగా న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఎంజాయ్ చేస్తున్న ఈ అమ్మడు ఓ స్విమ్మింగ్‌పూల్ పక్కన టూ పీస్ డ్రెస్‌తో కెమెరాకు ఫోజ్ ఇచ్చింది. అందాలను చూపిస్తూ అందాల ఆరబోతలో తగ్గేదేలే అంటూ హాట్‌హాట్‌గా ఉన్న ఆ ఫొటోలను ఇనస్టాలో షేర్ చేసింది.


## జపాన్ భూకంపం కలచివేసింది




జపాన్‌లో సంభవించిన వరుస భూకంపాల ఘటనపై యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త ఏడాదికి ప్రజలందరూ స్వాగతం పలుకుతున్న వేళ జపాన్ ప్రజలు గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. జపాన్‌లో షూటింగ్ ముగించుకొని సోమవారం రాత్రి తారక్ హైదరాబాద్ చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడ 'దేవర' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా చిత్రీకరించిన ప్రాంతంలో భూకంపం రావడం తన హృదయాన్ని కలచివేసిందని.. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకోవాలని తారక్ ట్వీట్ చేశారు. జపాన్ ప్రజలందరూ ధైర్యంగా ఉండండి' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. సోమవారం జపానలో దాదాపు 21 సార్లు భూమి కంపించడంతో పశ్చిమ ప్రాంతం అస్తవ్యస్తం అయింది.

## ఏడేళ్ల జర్నీలో అన్నీ విజయాలే

పాత్ర ఏదైనా..పరకాయ ప్రవేశం చేయడం..పక్కింటి అమ్మాయిలా మెప్పించడం ఆమె నైజం. అందుకే అతి తక్కువ సమయంలో నేషనల్ క్రష్‌గా అందరి మదిలో నిలిచిపోయింది రష్మిక మందన్నా. కన్నడ 'కిరాక్ పార్టీ'తో హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టిన రష్మిక 'ఛలో' సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగింట అతి తక్కువ సమయంలో స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంది. చక్కని విజయాలు అందుకుంది. 'పుష్ప' చిత్రం సక్సెస్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులో అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఉంది. ఇటీవల 'యానిమాల్'తో బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని అందు కుంది. రష్మిక సినీరంగంలోకి అడుగుపెట్టి ఏడేళ్లను విజయవంతంగా పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది. 'నా ఈ సినీప్రయాణంలో కొన్నిసార్లు వెనక్కితిరిగి చూసుకుంటే.. ఇదంతా ఎలా, ఎప్పుడు, ఎందుకు జరిగిందనిపిస్తోంది. సినిమా రంగంలోకి రావడం ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ జీవితం కోసమే ఎన్నో కలలు కన్నాను. మంచి జీవితం కోసం పరుగులు తీస్తూనే ఉన్నాను. కానీ, సరైన వ్యక్తులు తోడుగా ఉండటం వల్ల ఆలోచించి అడుగులు వేయగలుగుతున్నాను. కలలు కంటూ పెరిగిన నేను సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఇలా లిటిల్ గర్ల్ తన కలల కోసం ఎదిగింది' అంటూ ఇనస్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం 'పుష్ప2', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'ఛావా', 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తోంది రష్మిక.







## రాజమౌళితో మహేశ్ బాబు సినిమాకు ముహూర్తం

మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం' సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఈ సినిమా తర్వాత ఆయన రాజమౌళి దర్శకత్వంలో నటించబోతున్న విషయం తెలిసిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యూనివర్సల్ అడ్వెంచర్ కథాంశంతో దర్శకుడు రాజమౌళి ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. పాన్ వరల్డ్ సినిమాగా..హాలీవుడ్ సాంకేతిక నిపుణులను భాగస్వామ్యం చేస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ కథనందిస్తున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సినిమా ఎప్పుడు సెట్స్‌మీదకు వెళ్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం మార్చిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించబోతున్నారని తెలిసింది.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ ప్రావీణ్య**

**24, 25 డివిజన్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 24 వ డివిజన్ ఎల్లంబజార్ కమ్యూనిటీ హాల్, 25వ డివిజన్ చార్ బౌలి వాటర్ ట్యాంక్ అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 44 బృందాల ద్వారా అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు లక్షకు పైగా దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఒక కుటుంబానికి సంబందించి కామన్ దరఖాస్తు అందజేయాలని, దరఖాస్తు అందజేసే క్రమంలో యజమాని ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ నఖలు పత్రాలు జత చేయాలని, రేషన్ కార్డ్ లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ద్వారా కాకుండా జిరాక్స్ తీసుకున్న దరఖాస్తుతో కుడా అప్లయ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు స్వీకరణ కేంద్రాల్లో మహిళలు, పీడబ్ల్యుడీ వృద్దులకు ప్రత్యేక కౌంటర్ లతో పాటు సాధారణ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సందేహాల నివృత్తి, దరఖాస్తులు పూరించుటకు సహకార నిమిత్తం హెల్ప్ డెస్క్ లను కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు తేజస్విని రామ, బస్వరాజు శిరీష, ఆర్డీఓ వాసు చంద్ర, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, నోడల్ అధికారులు నరసింహమూర్తి, బషీర్, సుష్మ, వార్డ్ అధికారులు హాబీబ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**నూతన సంవత్సర వేడుకలు..**

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, ఏవో శ్రీకాంత్, జడ్పీసీఈఓ రామ్ రెడ్డి, డీపీఆర్ ఓ ఆయుబ్ అలీ, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, బీడబ్ల్యుఓ శారద, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి డీపీఓ కల్పన, సూపరింటెండెంట్ ఎల్డీఎం రాజ్, టీఎన్జీవోస్ నాయకులు, కలెక్టరేట్, రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘంగా నిర్వహించారు. జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది కలెక్టర్ ప్రావీణ్యకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసి అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఆర్డీవో వాసు చంద్ర, ఏవో శ్రీకాంత్, సహాధ్యక్షులు హేమా నాయక్, సహాయ కార్యదర్శులు దుర్గారావు, సిటీ యూనిట్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి మధు చంద్ర, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజాపక్షం-2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీపీఆర్ ఓ జి.లక్ష్మణ్ కుమార్, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్, పత్రిక విలేఖరులు ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, ముదిగిరి ఓదెలు, దండు మోహన్, పి. కిషోర్ కుమార్, సందెల కిషోర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఆనందంగా జీవించాలి

**టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్**


**అధికారులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కొత్త సంవత్సరంలో అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 27వ డివిజన్ బాబూజీ కమిటీ హాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన సిబ్బందికి మంగళవారం స్వీట్లు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు ఎంతో కష్టపడి ప్రజా పాలక దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, గుల్లపల్లి రామకృష్ణ, ఎర్రం కమల్, పొలేపక విశాల్ బాబు, జస్వీర్ సింగ్, కట్కూరి అన్వేష్, కొండమీది సదానందం, కేతరాసి విష్ణు, మహిళా కాంగ్రెస్ నాయకులు నయీమా, గూడ లావణ్య, జహీరా, ఇనుముల విజయ, 27 డివిజన్ కమ్యూనిటీ హాల్ ఇంచార్జ్ వసుకుల రాజు, మున్సిపల్ ఉద్యోగులు, ఆర్పీలు పాల్గొన్నారు.

# 'గతి తప్పిన రుతువు'కు ప్రశంసలు

**శైలజను అభినందించిన గవర్నర్ తమిళిసై**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న మామిడాల శైలజ రచించిన 'గతి తప్పిన రుతువు' నవలను గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆవిష్కరించారు. ఈ నవల 'టర్నర్ సింద్రోమ్' అనే అమ్మాయిల అరుదైన సమస్యపైన రాసినట్లు రచయిత మామిడాల శైలజ తెలిపారు. ఈ సమస్య ఉన్న అమ్మాయిలు అందరిలాగా మాతృత్వాన్ని ఆస్వాదించలేరని, అందుకే సమాజం వారిని దూరంగా పెట్టి అవమానాలకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ అమ్మాయిలు సమాజం నుంచి, కుటుంబం నుంచి ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటారు, వారి మనసు ఎలాంటి క్షోభకు గురవుతుందనే ఇతివృత్తం ఆధారంగానే దీనిని రచించినట్లు వెల్లడించారు. ఈ నవల ప్రతి లిపి యాప్ లో నగదు బహుమతి పొందడంతోపాటు అనేక ప్రశంసలను అందుకున్నట్లు వివరించారు. సమాజం మహిళలను చూసే దృక్పథంలో మార్పు తీసుకొచ్చే విధంగా రూపొందించిన ఈ నవలలను రచించిన శైలజను గవర్నర్ తమిళిసై కూడా అభినందించారు.

# 4న అనగాష్టమి వ్రతాలు

**పాల్గొననున్న వేయి జంటలు, దత్త క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తి**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మార్గశిర మాసం జనవరి 4వ తేదీన వరంగల్ ములుగు రోడ్డు లోని శ్రీ వరద దత్త క్షేత్రంలో వేయి జంటలతో సామూహిక ప్రధాన అనగాష్టమి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ జీఎస్ జ్ఞాన బోధ సభ ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు తెలిపారు. ప్రతి ఏడాది మార్గశిర బహుళ అష్టమి రోజును ముఖ్యమైన పండుగగా దత్త పీఠంలో ఆచరిస్తారన్నారు. వరంగల్ నగరంలో కూడా గత 30 సంవత్సరాలుగా ఈ వ్రతాలను ఆచరిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ వ్రతాలను అవధూత దత్త పీఠం ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. పెళ్లికానివారు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారు, కష్టాల్లో ఉన్నవారు ఈ వ్రతం ఆచరిస్తే మంచి ఫలితాలు వచ్చి కోరుకున్నవి జరుగుతాయని భక్తుల నమ్మకం అన్నారు. దత్త క్షేత్రంలో గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ వ్రతాలు మధ్యాహ్నం 12.30 గంటలకు పూర్తి అవుతాయన్నారు. అనంతరం భక్తులందరికి భోజనాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్త స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# తూకంలో మోసం

**పత్తి కాంటా ప్రైవేట్ దందా జోరు**

**పట్టించుకోని అధికారులు**



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లాలో అనుమతులు లేకుండా కొందరు వ్యాపారులు తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేయడంతోపాటు తూకంలో మోసం చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారు. ఆరుకాలం కష్ట పడి పండించిన పత్తి పంటకు ప్రైవేటు వ్యాపారులు ఇష్టం వచ్చిన రేటుకు కొనుగోలుచేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దూకంలో రెండు నుంచి మూడు కిలోల వరకు మోసం జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. పెట్టుబడి కోసం వ్యాపారులనుంచి అప్పులు చేసి పండించిన పట్టను అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులకు అప్పులు తప్ప ఆమ్దాని రావడం లేదంటున్నారు. రైతుల ఇబ్బందులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు ఇష్టా రాజ్యంగా జిల్లాలో జోరుగా పత్తి కొనుగోలు చేస్తున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రైవేట్ వైపారులతో జిల్లా కేంద్రంలోని పత్తి మిల్లుల యజమానులు కుమ్మకై తక్కువ ధరకు రైతులనుంచి కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు మిల్లర్లకు అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలతో ప్రైవేట్ దందా చేస్తూ రైతులను నిండా ముంచుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com